నాటిక

# ఋణానుబంధం

శ్రీ పంతుల శ్రీరామశాస్త్రి

(రైలు కూత—గుప్ గుప్ మని—చప్పుడు)

భావనారాయణ: అఁ అఁ పడతావు జాగ్రత్త.

ప్రభావతి: అమ్మయ్యా! రైలందింది.

భావనా: ఏ వర మ్మాయి నువ్వు? ఏమి టా సాహసం?

ప్రభావతి: క్షమించండి బాబూ! ఇక్కడ ఇలా నిలబడ నియ్యండి. వచ్చే స్టేషనులో దిగి మరొక బండిలోకి పోతాను.

భావనా: అంతవరకూ ఫుట్‌బోర్డు మీద నిల బడి ప్రయాణం చెయ్య గలవా? తలుపు తీస్తాను లోపలికి వచ్చి కూర్చో!

ప్రభావతి: బాధలేదు బాబూ! ఇలా నిలబడితే మరి పది నిముషాలలో స్టేషను వచ్చేస్తుంది. అసలు రైలందు తుందని ఆశే పెట్టుకో లేదు.

భావనా: పోనీలే...ఎల్లాగో అందింది కదా!... లోప లికి వచ్చి కూర్చో!

(తలుపు తీసిన చప్పుడు.)

ప్రభావతి: నే నింత సేపూ చూడలేదు. సెకండు క్లాసు పెట్టెలా ఉంది. మీరు మంచివారు కనక సరి పోయింది గాని.

భావనా: మంచికి నేనేం చేసేను గనక? కాని, ఎందు కింత సాహసంచేసేవు? ఇంత రాత్రిలో బయలు దేరేవు, ఒంటరిగా; రైలు వదిలి పోయిన తర్వాత పరుగెత్తి అందు కొన్నావు—నీ సంగతి ఏమిటో చిత్రంగా ఉంది.

ప్రభావతి: నేనేమో దొంగనని మీకనుమానంగా ఉన్నట్టుంది. మీకు అయిన శ్రమ ఎలాగూ అయింది. మరొక్క అయిదు నిమిషాలు ఓపికపట్టి కూర్చున్నా రంటే వచ్చే స్టేషనులో నేను మరొక బండిలోకి పోతాను. మీరుహాయిగా నిబ్బరంగా తలుపు గడియ వేసుకొని పడుకోవచ్చును.

భావనా: అది కా దమ్మాయి! నిన్నేం నేను అనుమానించి అడగలేదు. నిజంగా దొంగవైనా నా దగ్గర అంతగా ఎత్తుకు పోవలసిన సొత్తు లేదు.

ప్రభావతి: అయినా ఎందుకయినా మంచిది, నేను వెళ్ళిపోయే దాకా మాత్రం నిద్ర పోకండి.

భావనా: నా నిద్ర మాటకేం గాని, ఎంతసే పలా నిలబడి ఉంటావు? ఆ బెర్తు మీద అలా కూర్చో. ఎంతవరకూ నేమిటి ప్రయాణం?

ప్రభావతి: ఎంతవరకూనా? అరె, ఆ మాటే నే నింతవరకూ ఆలోచించనేలేదు. ఇంతసేపూ రైలందు తుందా లేదా అన్న గాభరాతోనే గడిచి పోయింది.

భావనా: అయితే మరిటిక్కెట్టెక్కడికి కొన్నావు?

ప్రభావతి: (ఆశ్చర్యంగా) టిక్కెట్టు! కొనేను. పాపం, పోలీసు పట్టుపోసి సెకెండుక్లాసు టిక్కెట్టు కొని ఉంటారు. అంచేత మీ ఉద్దేశం ముందు టిక్కెట్టు కొనందే రైలు మీద కాలు మోప బడ దని.

భావనా: అంటే టిక్కెట్టు కూడా లేదన్న మాట?

ప్రభావతి: లేదు బాబూ! లేదు! టిక్కెట్టూ లేదు, వెళ్ళ వలసిన స్థలమూ ఇదని నిశ్చయం లేదు. మీకు మళ్ళీ నేను దొంగననే అభిప్రాయం బలపడు తూవుట్టుంది కదూ... ఇవాళ నా ఉద్దేశం రైలందు కోవడం... అది ఎలాగో సాధించాను. ఆతరువాత మరి విచారం లేదు. యీ రైలు ఎక్కడికి తీసుకొని వెళ్తే అక్కడికి వెళ్తాను.

పాత్రలు:

1. భావనారాయణ
2. ప్రభావతి
3. భద్రయ్య (తోటమాలి)
4. భానుమూర్తి (ప్రభావతి ప్రియుడు)
5. భగవాన్లు (భావనారాయణ మిత్రుడు)

భావనా: బాగానే ఉంది; కాని ఈ లోపున టిక్కెట్టు కలెక్టరు వచ్చి దింపేస్తే...

ప్రభావతి: దింపేస్తే దిగిపోతాను— తిరు గాతి మరొక రైలెక్కుతాను. లేదా, వాళ్ళు జెయి లులో కూర్చో పెడతామన్నా సంతోషమే.

భావనా: ఏమిటో నీ ధైర్యం, సాహసం నా కర్థం కాకుండా ఉన్నాయి. ఇంతగా తెగించి బయలుదేరే వంటే అందుకు తగిన కారణం ఏదో ఉండి ఉండాలి.

ప్రభావతి: ఇంతవరకూ ఊహించిన వారు ఆ కారణం మాత్రం ఊహించ లేరా?

భావనా: నువ్వు చూస్తే ఏదో ప్రమాదం తప్పిం చుకు పారిపోయి వచ్చినట్టున్నావు. కాని, ఏ దానికి సరిగా సమాధానం చెప్పకుండా, నాకేం పట్టిం దన్నట్టు ఇలా తేలిగ్గా మాట్లాడ్డం బాగా లేదు. నీ ప్రయాణ కారణం సరైనదైతే, నీ దగ్గర ఏమీ డబ్బు లేకపోతే, ఏదో నాకు తోచిన సహాయం చెయ్య డానికి అభ్యంతరం లేదు—అధమం టిక్కెట్టయినా కొనిస్తాను.

ప్రభావతి: అంతమాత్రమేనా, ఆ సహాయం చెయ్యడానికి ఉండే షరతులు కూడా చెప్పండి. నేను వేరొక బండిలో పోకుండా, ఈ రాత్రంతా తమతో కలిసి, ఈ బండిలోనే ప్రయాణం చెయ్యవలసి ఉంటుంది కదూ?

భావనా: ఛా! అదా నా మాటకు అర్థం? నీ ఖర్మం నాకేం, అసలు గడియ తీసి లోపలికి రమ్మనడం నాదే తప్పు.

ప్రభావతి: కోపం వచ్చిందా బాబూ! క్షమించ వండి. ఒంటరిగా ఉన్న ఆడదానికి సహాయం చేస్తా మనే వంకగా, ఎందరికి ఉండే ఉద్దేశమే మీకూ ఉందనుకున్నాను. ఇంతకూ మీ కా ఉద్దేశం ఉంటే మాత్రం ఏం తప్పు? నా యిష్టానిష్టాలు కూడా లెక్కపెట్టవలసి ఉన్నాయి కదూ.

భావనా: (నిట్టూర్చి) మనిషికి కొత్త మంచిబుద్ధి పుట్టడ మన్నదే అరుదు. పుట్టినదానికి ఎన్నో వ్యాఘా తాలూ విరుద్ధాలున్నూ: నిజమే కావచ్చు నువ్వన్న మాటలు. ఇప్పుడు నువ్వు వచ్చినట్టుగానే నీ వయసు గల మగవాడొకడు వచ్చి ఉంటే నేను ఇంత తొందరగా సాయం చేస్తానన్న మాట అని ఉందునో లేదో? అయితే ఒక్కటి మాత్రం నిజం; నాకు తెలిసినంతవరకూ నా మనసులో నువ్వు సూచించిన ఉద్దేశం ఏమీ లేదు. నీకు కావలసిన చోటికి ఒక థర్డు క్లాసు టిక్కెట్టు అయినా కొనిపెట్టి, పై ఖర్చుకు మరొక ఐదో పదో, ఇవ్వాలనుకొన్నాను. అంతేకాని, ఈ పెట్టెలోనే ప్రయాణం చెయ్యడం అన్న ఆలోచనే నాకు తట్టలేదు నువ్వుఅనే వరకూను.

ప్రభావతి: నే నన్నాను గనక అదే బాగుం దంటారేమిటి కొంపతీసి.

భావనా: అదేమీ కాదు గాని, ఇది చెప్పు. నీకు టిక్కెట్టు కొని ఇచ్చి, వేరే బండిలోకి పంపించడానికి కూడా నువ్వు అందమయిన స్త్రీవయి ఉండడమే కారణం అంటావా? అందులోనూ పురుష సహజ మయిన స్వార్థం ఉందంటావా?

ప్రభావతి: మీ మంచితనాన్ని అర్థం చేసుకో లేక పోయినందుకు మరొకమారు క్షమించ మంటు న్నాను. కుళ్ళు, మోసం, ద్రోహం, కాఠిన్యం నిండిన ఈ లోకంలో ఇంకా నిజంగా కొందరు మంచివా ళ్ళున్నారని మీ వంటి వాళ్ళు గుర్తుకు తెస్తూ

ంటారు. మంచివాళ్ళున్నారంటేనే అదొక ధైర్యం. చింపడ మనేది అర్థంలేని ఆవేదన కాదు, ఏదో కొంత ప్రయోజనం ఉందనిపిస్తుంది. రైలు ఆగుతున్నట్టుంది. పోతాను.

భావనా: ఇది స్టేషను కాదు, డిస్టెంటు సిగ్నలు దగ్గర ఆగింది.

ప్రభావతి: అయితేనేం, ఆగింది కదా!

భావనా: ఆహా వద్దు— అనవసర సాహసం చెయ్యకు. దిగుతూ ఉండగానో ఎక్కుతూ ఉండగానో రైలు కదిలితే ఎంత ప్రమాదం? ఇందాకా ఎలాగో నడుస్తూ ఉన్న రైలులో ఎక్కేవు గాని, మరెప్పుడూ అలా చెయ్యకు. —రైలు కూత— చూసేవా, ఎంతలో కదిలి పోయిందో, దిగి ఉంటే ఎంత ప్రమాదం?

ప్రభావతి: రోజూ ఎన్నెన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి కావు. వాటిలో ఇదొకటి.

భావనా: అది సరిలే గాని చూడు, నేను నీకు సహాయం చేస్తాననడానికి నీ వయసూ, అందమూ, ఒంటరి తనమూ, నాలోని పురుష సహజ మయిన స్వార్థమూ కారణాలే అనుకొందాము. అయితే మాత్రం నేను టిక్కెటు కొని ఇచ్చి నిన్ను వేరేగా ఆడ వాళ్ళ బండిలో ఎక్కించే టప్పుడు నా సహాయాన్ని అంగీకరించడంలో పొరపాటేముంది?

ప్రభావతి: అంటే మీ ఉద్దేశం, అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నా బాధలేదు. అంతా క్రియను బట్టే మంచీ చెడ్డా నిర్ణయించా లంటారు.

భావనా: నా మాట ఏమిటి ఎవరికయినా ఈ వ్యావహారిక జగత్తులో అంతే. మంచయినా, చెడ్డయినా కేవలం క్రియనుబట్టే నిర్ణయించాలి. అలా కాక కేవలం మనసులోని తలపులను బట్టి ఆలోచిస్తే మంచే, ప్రతి వ్యక్తీ ప్రతి నిమిషం ఎన్నెన్ని సంఘ విరుద్ధ చర్యలు, నేరాలు చేస్తూ ఉన్నట్టే.

ప్రభావతి: బాగుంది. నా నుంచి మీ కెందుకీ అనవసర ఆయాసం? అదుగో స్టేషను వస్తుంది. దిగి మరొక బండిలోకి పోతాను. మీరు హాయిగా నిద్ర పొండి.

భావనా: ఇది చాలా చిన్న స్టేషను; మూడు నిమిషాలు మాత్రమే ఆగుతుంది. ఈ తరువాత వచ్చే స్టేషనులో ఇంజను నీరు పోసుకొంటుంది; రైలు సుమారు ఇరవై నిమిషాలు ఆగుతుంది. నేను వెళ్ళి టిక్కెట్టు తీసుకొని నిన్ను ఆడవాళ్ళ బండిలో ఎక్కిస్తాను. రేపు ఉదయం వరకూ ఈ రైలులో నిరభ్యంతరంగా ప్రయాణం చెయ్య వచ్చును.

ప్రభావతి: ఇదుగో ఇక్కడే ఉంది ఆడవాళ్ళ చేతకాని తనం. నేను అన్నీ విడిచి పెట్టి, ఏమయినా సరే అని తెగించి బయలు దేరేనా? ఇప్పుడు ఈ బండిలోనుండి దిగి ఇంకొక బండిలోకి పోవడానికి మీ అనుమతి, సహాయం కావలసి వస్తుంది. అంతే ఎక్కడయినాసరే, ఎవరో ఒకరు స్త్రీకి సంరక్షకులుగా ఉంటేనే గాని నడవనట్లు ఉంది మన ప్రస్తుత జీవిత విధానం. సరే, మీ యిష్టమే కానీండి. తరువాత వచ్చే స్టేషనులోనే దిగి పోతాను. ఇప్పుడు వెళ్ళినా తలుపులు తీస్తారో తియ్యరో. కాని, టిక్కెట్టు కింద మాత్రం డబ్బు తగ తెయ్యకండి— మీ రివ్వ దలచుకొన్నదేదో నా కిచ్చెయ్యండి. నేను ఎక్కడ దిగడం ఏమిటి చెయ్యడం, ఇదంతా నిజంగానే నా కొక నిశ్చయం లేదు. వచ్చే స్టేషను రావడానికి మరొక పది పదిహేను నిమిషాలు పడుతుంది కదూ?

భావనా: పట్టవచ్చును. కాని, ఏమి, ఎందు కడుగుతున్నావు?

ప్రభావతి: ఏమీలేదు, రెండు రాత్రులుగా నిద్ర లేదు, ఇవాళ సుమారు ఎనిమిది మైళ్ళు నడిచేను *అది నడక కాదు, పరుగెత్తడమే.* అందాకా, ఇలా చేరగిలబడి కళ్ళు మూసుకొంటాను, మీ కభ్యంతరం లేకపోతే — నిద్ర పోను, ఊరికినే కళ్ళు మూసుకొని పడుకొంటా నంతే.

భావనా: నిద్ర పోయినా నా కభ్యంతరం లేదు.

ప్రభావతి: ఎందుకు నా వలన మరింత ఖర్చు? ఇక్కడ ఉండగా ఎవరయినా వస్తే, సెకెండు క్లాసు టిక్కెట్టిమ్మంటారు.

భావనా: నువ్వు ఏ క్లాసు టిక్కెట్టు కొనదలుచు కోలేదు కదూ! అటువంటప్పుడు ఏ క్లాసయితే నేమిగాని ఎలాగు రైలులో కూర్చోడానికి సిద్ధపడి వచ్చావు... ఏమిటి అప్పుడే నిద్రా? పాపం, ఎంత అలిసి పోయిందో...(రైలు కూత, గుప్ గుప్ మని ధ్వని.)

★

(కారు హారన్)

ప్రభావతి: నా కదేమిటోగా ఉంది సుమండీ!

భావనా: ఏమి ఈ రెండు నెలయిగా లేనిది, ఇప్పుడేమి చిరాగ్గా ఉందా? ఇంటికి వెళ్ళడం అంటే ఇష్టం లేకపోతే చెప్పు— ఇలాగే కారు మళ్ళించేసి రైలు స్టేషనుకు పోయి అక్కడ వెయిటింగురూములో కూర్చుందాము. ఎక్కడికి వెళ్ళడమో అక్కడే ఆలోచిద్దాము.

ప్రభావతి: మళ్ళీ ప్రయాణమా?

భావనా: ఏమి తప్పేమి? అసలు నా కిప్పుడి కావడమే అంతగా ఇష్టం లేదు. మరి కొన్నాళ్ళు తిరుగుదామనే ఉంది. అయితే నువ్వు హోటలు గదులు, సరాయి మనుషులు, రైళ్ళు, బూరెల గోడవా- ఇదంతా బాగా లేదు; కాని ఇంటి బాగ ఉంటే బాగుంటుందన్నావా?...

ప్రభావతి: ఇప్పుడు మాత్రం కాదంటున్నానా?

భావనా: అయితే మరేమి?

ప్రభావతి: ఏమీ లేదు గాని, అక్కడ హోటళ్ళలో వాళ్ళు భార్య భర్త అనుకున్నా, మరేమనుకున్నా సరి పోయేది. వాళ్ళకూ మనకూ ఉండే సంబంధం అంతంత మాత్రం గనక— కాని, ఇల్లంటే... నా వంటి మీకు అనవసరంగా...

భావనా: ఒకే, అలాటి అనుమానం నీ కేం అక్కడ లేదా. ఇల్లంటే మనది అని ఎవరూ... ఇష్టం లేకుండా ఉండడానికే గాని, నిష్ఠతో అదో హోటలు మాదిరిగానే ఉంటుంది. ఉన్నవాళ్ళా నా చిన్న తనం నుండి మా యింట్లో ఉన్న భద్రయ్య అనే విశ్వాస పాత్రుడయిన నౌకరు మాత్రమే. వాడయినా తన పని తాను చేసుకో వలసిన వాడే తప్ప అనవసర ప్రసంగం చెయ్యవలసిన వాడు కాదు...

ప్రభావతి: అయితే మరి బాధ లేదు కాని...

భావనా: నీకు ఎటువంటి అనుమానమూ, నొసగె మాటయినా లేకుండా ఉండడానికి నేను చెప్పిన పద్ధతిని ఎందుకు అంగీకరించకుండా ఉన్నావో నా కర్థం కాకుండా ఉంది.

ప్రభావతి: ఏమిటి, పెళ్ళేనా?

భావనా: అవును. అంటే సాదాసాదా. తాంటూ అంతా లేకుండా రిజిష్ట్రేషను పద్ధతిని...

ప్రభావతి: ఏదయినా ఒక్కటే గాని, ఇప్పుడు మీకు తక్కువయింది ఏమిటి చెప్పండి— పెళ్ళి చేసుకొన్నా, నా యిష్టం వచ్చినప్పుడు వెళ్ళి పోయే స్వాతంత్ర్యం నా కిస్తానంటున్నారు కదా?

భావనా: నీకే కాదు, ఆ స్వాతంత్ర్యం నాకూ ఉంటుంది; అందుచేతనే.

ప్రభావతి: మీరు నాకు రెండు విషయాల్లో మాట యిచ్చారు. ఒకటి, నా పూర్వ చరిత్ర తవ్వవని; రెండు. నన్ను ఏ విషయంలోనూ బలవంతం చెయ్యనని.

భావనా: ఇప్పుడు నేను నిన్ను బలవంతం చేస్తున్నానా?

ప్రభావతి: కాక మరేమిటి? అయినా నా మేలు కోసమే అనుకొండి. సంఘంలో నా కొక స్థానం ఇప్పించడం కోసమే పెళ్ళి అంటున్నారు. కాన్నీ అటువంటి బుద్ధి పుట్టే వరకూ ఆగమంటున్నాను. ఆలోగా మీకు ఇప్పుడున్న అభిప్రాయం మారిపోకుండా ఉంటుందనే అనుకోండి— ఇక ఈలోగా మీకు నా వల్ల విసుగు ఇబ్బందిగా ఉంటే అప్పుడు తిన్నగా రైలు స్టేషనుకు తీసుకొని వెళ్ళి, ఆ వేళ రాత్రి రైలులో చెప్పినట్టు ఎక్కడి వరకూ వెళ్ళాలో అక్కడివరకూ టిక్కెట్టు కొని మరి ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కించి వదలండి.

భావనా: అప్పుడేదో తెలియక అన్నాను. నీకు ఒకరి సహాయం అక్కరలేదు. నువ్వే పదిమందికి సహాయం చేసి పెట్ట గలవు...

ప్రభావతి: అప్పుడే మీ కేమో నేను ఎవరితోనో మాటా డేనో, నవ్వేనో అనుమాను కలుగుతున్నట్టు ఉంది.

భావనా: అనుమాను అనేది ఎంత వరకు కలిగినా చెడు అక్కరమే గాని, అది నాలో ఇప్పటికి పొడసూపలేదనే అనుకొంటున్నాను. ఒకవేళ కలిగినా అది కేవలం నిన్ను నీ సౌఖ్యాన్నీ కోరడంవల్ల కలిగినది మాత్రమే అయి ఉంటుంది.

ప్రభావతి: ఇంతలోనే మీరు ధుమధుమలాడుతూ కాని గొణుక్కొంటూ రాసుకోలేదు సుమండీ. ఏది కాదావిస్తేం, మాటలు వింటనడిలో చూడవలె లేదు.

భావనా: ఇంటికి వచ్చేసేం!



# ఒకనాడు ఒకచోట

ఫోటో: శ్రీ బట్ల నారాయణ

ప్రభావతి: ఏమిటి? ఈ మేడా తోటానా? మీరు సెకెండు క్లాసులో ప్రయాణం చేస్తున్నా, హోటళ్ళు డబ్బు నీళ్ళలా ఓడినా ఖర్చు చేస్తున్నా, ఇల్లు ఇల్లంటేనేను కాస్త పెద్ద ఇల్లనుకొన్నాను. కాని, ఇంత మేడా తోటానా? అయినా మేడ నా కక్కర్లేదు, మేడ మీ వంతు, తోట నా వంతు— ఇన్నాళ్ళూ హోటళ్ళలో కదలకుండా ఉండడం చూసి, నాకు పని అంటే బద్ధకం అనుకొంటున్నారు కాబోలు— చూడండి, ఇవాళనుండి చేతులు కాయలు కాచే లాగ పని చేసి ఇంకా ఎటువంటి రకాల పువ్వులు పూయిస్తానో, పళ్ళు పండిస్తానో... మరి నాకు పిల లు లేరనే విచారమే ఉండదు.

భావనా: ఏం, పిల్లలు పుట్టరని ఎందు కుండరూ?

ప్రభావతి: ఒక వేళ పుట్టినా వాళ్ళు మీ వంతు.

భావనా: ఏమిటో నీ వంతుల పంపకం నాకు తెలియదు; నీ యిష్టం వచ్చినవన్నీ నీ వంతు; కాని, నువ్వు మాత్రం నా వంతు.

ప్రభావతి: అబ్బ, ఏమి గడుసుదనం!

భద్రయ్య: దండాలు బాబూ; చాలా కాలమయి పోయింది.

(కారు తలుపులు తెరిచిన ప్పుడు.)

భావనా: అవును భద్రయ్యా, అనుకొన్నదానికంటే ఆలస్యమయింది. నీ ఎంట్లో బాగుంది కదా? తోట నువ్వు చెప్పినట్లే బాగానే ఉంచేవు.— సరే, మరి వూడో ఎందుకు, చూడు, ఇదుగో ఈవిడ ప్రభావతి దేవి గారు. నే నిటునుండి వెళ్ళా ఉంటే రైలులో కలిసేరు. తరువాత కలిసే ప్రయాణం చేస్తున్నాము. ఈవిడను గురించి నాకూ ఇంతకంటే ఏమీ తెలియదు. నీకు గాని, మనవాళ్ళకు గాని తెలుసుకో వలసిన అవసరం ఉంటుందనుకోను, ఇప్పుడే కాదు, ఎప్పుడు కూడా.

ప్రభావతి: ఏమిటండీ మీ రింత గట్టిగా శాసనం లాగా చెప్తారు?

భావనా: అదికాదు, నువ్వు నాకు ఇచ్చిన అవకాశాలు నేను వాటిని అంద చేస్తున్నాను. చూడు భద్రయ్యా! ఈవిడ ఇక్కడనే ఉంటారు. ఎవరడిగినా సరే, బాబు గారి స్నేహితురాలు. అంతకు మించి నాకేమీ తెలియ దనాలి. ఇక, ఆవిడ నీ యజమానురాలే అనుకో. అంటే ఒక వేళ నేను చెప్పినదానికి విరుద్ధంగా ఆవిడ చెప్పినా, ఆవిడ మాట ప్రకారమే చేసి తీరాలి. తెలి సిందా.

భద్రయ్య: చిత్తం, బాబూ.

భావనా: అందాక మేము తోట చూస్తూ ఉంటాము. నువ్వు కార్లోని సామానింట్లో పెట్టి వెంటనే వెళ్ళి హోటలు నుండి కాస్త కాఫీ ఫలహారము తీసుకొనిరా—

భద్రయ్య: చిత్తం.

ప్రభావతి: ఇప్పుడు గాని నేను వద్దంటే?

భావనా: సందేహ మేముంది, మానేస్తాడు. కాని, నీకు ఇంటి పనులు చేసి గృహిణీ కృత్యం వహించాలని ఎంత తొందరగా ఉన్నా గిన్నెలు మొదలయినవి కూడా లేవు. ఇంత సేపు ఉండవన్న మాటే గాని... వెళ్ళు భద్రయ్యా: ఆవిడ ఇదివరకు అందిగాని, నిజంగా వద్దనలేదులే.

భద్రయ్య: సామాను ఇప్పటికి ఇంట్లో ఉంచుతాను.

భావనా: అలానే కానీ, తరువాత తాపీగా సర్దుకో వచ్చును. ముందు ఎంతలో కాఫీ, ఫలహారమూ తెచ్చి పెడతావో?

భద్రయ్య: ఇదిగో నిమిషం మీద తేనా బాబూ!

ప్రభావతి: ఈ తోటలో ఒక చిన్న కుటీరం కట్టించి వేసుకొంటే?

భావనా: చాలా బాగుంటుంది. నా కొక మాదిరి అటువంటి బుద్ధి పుడితే మా భద్రయ్య నిమిషాల మీద పరిచేడు. మరి ఇప్పుడు నీ అభిమతం గనక మరి దానికి తిరుగు లేదు. రెండు రోజుల్లో చక్కని పర్ణశాల వేయించు కొందాం. మధ్యాహ్నం ఎండవేళ కూర్చోడానికి దానికి చాలా బాగుంటుంది. కాని, తోటుంటే, ఇక్కడినించి మేడ మీదినుంచే అంతా బాగా కనిపిస్తుంది.—

ప్రభావతి: బాగానే ఉంటుంది కాని, ఏమిటో దూరంగా మనది కానట్టుగా ఉంటుంది. నా కిలాగే దగ్గర గానే బాగుంది. ఆహా, ఎన్ని పువ్వులు, ఎన్ని రంగులు...వాసనలు ... ఎన్నెన్ని రకాల రంగుల సీతాకోక చిలుకలు!

భావనా: నా కంటికి ఒక్కటే సీతాకోకచిలుక కనిపిస్తుంది.

ప్రభావతి: ఒక్కటేనా, ఇన్నుంటే.

భానూ: ఆ బొమ్మ దాని ప్రభావం చేత తప్పినవి [illegible] ఉన్నాయి.

ప్రభావతి: అమ్మ దొంగా! కవిత్వం పుట్టు కొస్తున్నదే. నేనేమైనా మీ సీతాకోక చిలకను? అయితే [illegible] సంతోషించినట్టే. దూరంనించి ముట్టు కోకుండానే ఆనందించండి. ఊహూ వద్దంటే అప్పు [illegible] మీ భాషలో అర్థం — ఎవరయినా సీతాకోక చిలక రెక్కలు పట్టుకొని నలిపేస్తారా? బుద్ధి...

(వాద్య సంగీతం)

★

(—[illegible] ధ్వని తో రేడియో సంగీతము... [illegible]—)

భానుమూర్తి: అబ్బబ్బ, ప్రభా నీకు పుణ్యం ఉంటుంది. నువ్వు పాడక పోతే మానె ఆ గోలవన ఆపెద్దూ!

ప్రభావతి: (రేడియో ఆపి) నీకు నిజంగా నా పాట వినాలనే ఉందా?

భానుమూర్తి: నా మాట ఏదీ నమ్మడానికి నీకు వీలుగా లేనప్పుడు మరి నేను ఏమి మాట్లాడినా ఒక్కటే...

ప్రభావతి: అసలు మాట్లాడమన్నవా రెవ రిప్పుడు ఏమీ మాట్లాడక పోయినా చల్లగా కాలం గడిచి పోతుంది కదా?

భానుమూర్తి: ఎందుకు నీకింత కోపంగా ఉందో నా కర్థం కాకుండా ఉంది. నేనేం చేసేను ప్రభా!

ప్రభావతి: అంత అమాయకుడివి పాపం— నీకు నేను సుఖంగా ఏ విచారం లేకుండా బ్రతకడం ఇష్టం లేదు.

భానుమూర్తి: ఈ భూ ప్రపంచంలో నా కంటే నీ సుఖం కోరేవా రెవ రుంటారో నా కర్థం కాదు. అయినా నా దురదృష్టం కొద్దీ నేను నీ కంటికి పరమ శత్రువుగా కనిపిస్తున్నాను.

ప్రభావతి: డబ్బేనా? నవ్వడగడానికి నీకు ఎంత సిగ్గు లేకుండా పోయింది. ఇక్కడ నా స్వంతం అని డబ్బేమీ లేదు. అయినా నీ కంత కక్కుర్తిగా ఉంటే ఇదిగో ఈ గొలుసు ఇచ్చేస్తాను. మరెన్నడూ ఈ ప్రాంతంలో అడుగు పెట్టనని మాటివ్వాలి.

భానుమూర్తి: డబ్బు డబ్బు. వెధవ డబ్బు ఎవ రికి కావాలి? నువ్వు చెప్పినట్టు మళ్ళీ నువ్వు నా కంట పడడం నీ దురదృష్టమే కాదు నా దురదృష్టం కూడా. ఏ మంటే నీ గురించి పిచ్చెత్తి నట్టయి పోయినా నువ్వున్నావనే ఆశయే లేకపోయేది. భూతపు సంకెళ్ళే తప్ప వర్తమానపు సంబంధా లంటూ ఉండేవి కావు. ఇప్పుడు నేను మరెక్కడికీ పోలేదు; ఇక్కడ నీ చేత మాటలు పడుతూ ఉండడమూ కష్టంగానే ఉంది. ఎంతగా మానాభి మానాలు చంపుకొన్నాను.

ప్రభావతి: అంతగా బాధ పడుతూ ఉండడ మేమి ఖర్మంగా? చెప్పాను కాదు, ఈ గొలుసిస్తాను, మరి ఈ జన్మలో కనబడ కుండా వెళ్ళిపో.

భానుమూర్తి: నిజమే నీ దృష్టిలో ఎంత హీనంగా కనుపిస్తున్నానో మరి చెప్పక్కరలేదు. కాని, నీకు నా



మరొకనాడు మరొకచోట

ఫొటో: శ్రీ టి. శ్రీనివాసాచారి

మీద ఎంత అసహ్యంగా ఉందో నాకు అంత ఆపేక్షగా ఉంది. నా దురదృష్టం కాక పోతే, వెనక ఎప్పుడూ లేనంత అందంగా నువ్వు నా కంటికి ఎందుకు కన బడాలి?... నేను పేవ్‌మెంటు మీద అడుక్కొనే బిచ్చగాణ్ణి; నువ్వు కారులో విహరించి, పట్టు చీర లతో మూడంతస్తుల మేడల్లో సంచరించే అప్స రసవి. నీ వంటి దేవతా దర్శనమే నా వంటి వాడికి దుర్లభము.

ప్రభావతి: ఒకనా డీ దేవత జీవితం నీ కాలికింద నలిగినదే కదూ? వెళ్ళు, వెళ్ళు, భోజ్యం లేచే వేళయింది.

భానుమూర్తి: వెళ్తాను; మరి ఎన్నడూ వస్తానని భయపడకు. బహుశః ఈ లోకంనుండే శలవు తీసు కొంటాను. కాని, నన్ను అసంతృప్తిగా పంపిస్తావు కదూ? నా యీ చిట్టచివరి కోరిక తీర్చడంలో నీ కేమీ ఇష్టంలేదు నిజానికి.

ప్రభావతి: భానూ! నీ వరస ఏమీ బాగా లేదు. నే నేమో అతి పవిత్రమయిన చరిత్ర గలదాన్నని చెప్పకో లేను. అయినా ఈ నాడు నేను ఒక సంసార స్త్రీగా ఉంటున్నాను. ఆయన పరువు మర్యాదల కోసమయినా నేను సరిగా ప్రవర్తించవలసి ఉంటుంది.

భానుమూర్తి: నువ్వు ఏ విధంగా ఉన్నా లోకం నీ గురించి చెప్పుకోడం మానదు.

ప్రభావతి: లోకం కోసం కాదు, నా కోసమే...

భానుమూర్తి: లోకం కోసమూ నీ కోసమూ— చూడు ప్రభావతీ, నేను ఎలాగూ ఆఖ్ఖరికాలం ; బత

## ఆ అవస్థ దేనికి?

తన కొడుకు ఆడుతూన్న కాలిబంతి ఆటను చూడటానికి ఒక ముసలమ్మ వెళ్ళింది. అలా కొంత చూసి ప్రక్కనున్న కుర్రవాణ్ణి యిలా అడిగింది:

"ఈ ఆట లక్ష్యమేమిటి నాయనా?"

"ఆ బంతిని ఆ వలలో పడ వేయాలి. అంతే!" అన్నాడతడు.

"అలా వాళ్ళు ఒకళ్ళ కొకళ్ళు అడ్డుతగిలి కొట్టుకోకుండా వుంటే సులభంగా బంతిని వలలో వేయవచ్చుగా!" అందా ముసలమ్మ.

కను. బ్రతికి ఏమి సాధించాలి గనక? నిన్ను ఎంతగా అన్యాయం చేసినా ఒక నాడు నీ ప్రేమకు పాత్రుడయిన మనిషికోసం ఈ మాత్రం త్యాగం చెయ్యలేవా? ఇంతలో నీ కొత్తగా సంపాదించిన పరువు మర్యాద అంతరించి పోతాయా?

ప్రభావతి: నా గురించే కాదు, నీ గురించి అయినా ఇది మంచిది కాదు. ఆకర్షణకూ ప్రలోభానికీ లోబడకుండా ఉండాలే గాని, మొదలంటూ ఉంటే ఎక్కడివరకూ ఈడ్చుకొని వెళ్తుందో చెప్పలేము. నా మాట విను, ఇంద, ఇది తీసుకొని వెళ్ళిపో.

భానుమూర్తి: వెళ్ళి పోతాను, కాని ఇవాళ కోరిక తీరంది మాత్రం కదలను. ఇంతలో నీకు చెడి పోయిందేముంది? నేను రేపు ఉదయమే వెళ్ళి పోతాను. శాశ్వతంగా అంతేనా?...

ప్రభావతి: వద్దు భానూ నా మాట విని వెళ్ళిపో...

భానుమూర్తి: నేను వెళ్ళి పోనంటే కదూ నీ భయానికి-నన్ను తృప్తిగా చావనయినా చావనియ్యవా?

ప్రభావతి: ఇప్పుడు చావు మాటకు ఏం వచ్చింది గాని,... ఉస్, ఉండు, అవతల భాస్కరం లేచినట్టున్నాడు.

* * *

భావనా: భద్రయ్యా!

భద్రయ్య: బాబూ!

భావనా: భాస్కరం నిద్ర పోయాడా?

భద్రయ్య: నిద్ర పోయాడు బాబూ!

భావనా: మరేం ఇంట్లో చికాకుగా ఉన్నట్టు లేదూ? ఇప్పుడు ఒళ్ళు వేడిగా లేదు కదూ?

భద్రయ్య: లేదు బాబూ ఇప్పుడు మామూలుగానే ఉంది.

భావనా: పోనీలే, సాయంకాలం డాక్టరుగారేమన్నారు?

భద్రయ్య: మరేం బాధలేదన్నారు బాబూ! రేపటి నుండి మామూలుగా అన్నం పెట్టొచ్చన్నారు. మరి మందు కూడా అక్కర్లేదట.

భావనా: అన్నం పెట్టమన్నారు కదా అని పథ్యం చెయ్యకూడదు సుమా! ఏమిటి పెట్టేదీ నాతో చెప్పి మరీ పెట్టించు. రామావార్లు తొందర మనిషి. లేకపోతే పథ్యం పెట్టే టప్పుడు నన్ను పిలువు.

భద్రయ్య: అసలు చిన్న బాబుగారు తమరు లేందీ అన్నమే తినరు బాబూ! అదుగో భగవాన్లు బాబుగారు వస్తున్నారు.

భావనా: అయితే నువ్వు వెళ్ళి మీదికి రమ్మను. లేక పోతే నేనే కిందికి వస్తాను. అబ్బాయి పడుకొన్నాడు కదూ, నే నలా వెళ్ళి ఒక గంటలో తిరిగి వచ్చేస్తాను. ఈ పది రోజులనుండి ఎక్కడికీ కదలలేదు.

భద్రయ్య: అవునుబాబూ! వెళ్ళండి. ఏమీ తొందర లేదు. చిన్న బాబుగారు పొద్దున్న దాకా లేవరు. అయినా తమ రొచ్చేదాకా నేను వారి మంచం పక్కనే కూర్చుంటాను.

(భగవాన్లు ప్రవేశం)

భావనా: అలా అయితేనాకు మరి గాభరా ఉండదు. నే నింకా మీ యింటివంక వద్దామనుకొంటూ ఉంటే నువ్వే వచ్చేశావే భగవాన్లూ.

భగవాన్లు: ఏమో ఈ వారం పది రోజులనుండి ఎక్కడికీ కదలని వాడివి ఇవాళ మాత్రం ఇల్లు కదులుతావని నమ్మకం ఏమిటి? అలా ఎక్కైనా తిరిగి వద్దామా?

భావనా: నా అభ్యంతరం ఏమీ లేదు, పద. అయితే, భద్రయ్యా, నేను వచ్చేదాకా నువ్వు బాబు మంచం దగ్గరే కూర్చుంటావు కదూ.

భద్రయ్య: అలాగే బాబూ! తమరు వచ్చే దాకా నే నెక్కడికీ కదలను.

ప్రభావతి: మీరు పైకి ఏమీ ఎరగనట్టున్నా మీకూ చమత్కారాలు చాలా తెలుసును. సన్నూ, నేను చేస్తున్న పనినీ, మీరు ఎంతగా మీది కెత్తినా దాని ఆంతర్యం నాకు తెలియనిది కాదు. అప్పుడు నేను మిమ్మల్ని విడిచి పెట్టడానికి కారణం మీకు సరిగా తెలియదు.

భావనా: కారణం ఏ మయితే నేంలే, అదలా జరగవలసి ఉంది.

భగవాన్లు: అబ్బాయి భాస్కరానికెలా ఉందేమిటి? ఆ సంగతి కనుక్కొందామనే ముఖ్యంగా వచ్చాను.

భద్రయ్య: తగ్గింది బాబూ! డాక్టరుగారు సాయంకాలం చూసి మరేం బాధలేదు, రేపటి నుంచీ అన్నం పెట్ట మన్నారు. ఇవాళ సాయంకాలం పాలు తాగి నిద్రపోయారు.

భగవాన్లు: డాక్టరు రామయ్యగారు చెప్పారంటే మరి భయం లేదు. ఆయన కావలసిన దానికి పదింతలు జాగ్రత్త తీసుకొనే మనిషి.

భావనా: అందుకనే ఆయన మాటంటే నాకు నమ్మకం.

భగవాన్లు: అయితే ఏమిటి, ఎటు వెళ్దాము?

భావనా: నీ యిష్టమే.

భగవాన్లు: సరే పద — మరి నువ్వు...సరేలే...

భావనా: ఏమిటి భగవాన్లూ, చెప్పాలనుకొని ఆగిపోయావు?

భగవాన్లు: ఏమీ లేదు, దార్లో మాట్లాడు కొందాములే, పద!

* * *

భావనా: ఏమిటి భగవాన్లూ నువ్విందాకా చెప్ప దలచు కొన్నది.?

భగవాన్లు: ఏమంత విశేషం కాదు గాని, నువ్వు సాంతంగా వింటానంటే చెప్తాను.

భావనా: వినడానికేమి కష్టం, చెప్పు.

భగవాన్లు: మనుష్యులు పుట్టిన తరువాత ప్రతివాళ్ళకూ ఏవేవో కష్టాలు వస్తూనే ఉంటాయి. అందులోనూ అది విధి అను, కర్మఫలం అను కొందరికి తరుచు ఒకే రకం కష్టాలు వస్తూ ఉంటాయి. అయితే కష్టాలు వచ్చినప్పుడే మన ధైర్యానికి పరీక్ష—

భావనా: ఇప్పుడు నే నేమి పెద్ద కష్టం అనుభవిస్తున్నా ననలేదే—నే నేం అధైర్య పడటం లేదే...

భగవాన్లు: లేదపోతే మంచి మాటే గాని, మరి నా మాట విను— నాకు ఇలా జరుగుతుందేమో నని మొదటే అనుమానం కలిగింది. ఆవిడను తీసుకొని వచ్చి పెళ్ళి చేసుకోకుండా ఇంటో ఉంచుకోడమే నా కిష్టం లేదు. నా మాట విన్నావు కావు. ఎంతగా స్వతంత్రులమనుకొన్నా లోకానికి వెరవాలి అంటే లోకంతో నాకేం పని అన్నావు. కాని, నిజంగా అందు మూలంగా మామూలు మానవునికి సంఘంతో ఉండే సంబంధం అంతా విడిచి పెట్టు కొన్నావు. మనిషికి అప్పుడప్పుడు ప్రశాంతంగా ఒంటరిగా ఉండడం మంచిదే కాని, అదే అప్పుని సరయినప్పుడు అంతకంటె బాధాకరమైన దింకొకటి ఉండదు. పోనీ అక్కడికీ బాధలేక పోయింది, నీ మనసుకు నచ్చిన మనిషి నీకు లభించింది. లోకాన్ని అలక్ష్యం చెయ్యదగిన పాటి డబ్బుంది అని మనస్సమాధాన పడదామనుకొంటే మధ్యను పైండవుడి లాగా వచ్చి పడ్డ భానుమూర్తి గొడు.

భావనా: ఇప్పు డా గొడవంతా ఎందుకు లేదూ?

భగవాన్లు: అది కాదు, నే ననేది ఏమిటంటే, వాడిని మొదటనే చేరనివ్వకుండా ఉండవలసింది. నేనే అయితేనా, రెండవమారు గుమ్మంలో అడుగు పెడితే కాళ్ళు విరగ్గొట్టి ఉండును. సువ్వయినా అదేమో, గొప్ప ఔదార్యం అనుకొని వాళ్ళకు అనవసరపు అవకాశాలు కలిగనిచ్చేవు.

(మిగతా వచ్చే సంచికలో)

(14 వ పేజీ తరువాయి)

భావనా: ఇప్పుడయినా నే నా విషయంలో విచారించడం లేదు.

భగవాన్లు: అంటే నీ మనస్సును నువ్వు మోసం చేసుకుంటున్నా వన్న మాట? మనుష్యుడి వాడికి జీవితంలో ఇంతకంటె విచారించదగినది గాని, కోపం తెచ్చుకో వలసినది గాని సంఘటన మరే ముంటుంది? నువ్వు వాదన కోసం లేదంటే, మరి నేన్గా చెప్ప లేను గాని, నువ్వు విచారిస్తున్నావు; ఆ విచారాన్ని బైటికి ఉబ్బనీయకుండా అణిచి పెట్టాలని తాప్రతయ పడుతున్నావు; అదే నేను వద్దంటాను.

భావనా: నీ మాటలు నా కేమీ అర్థం కాకుండా ఉన్నాయి. నేను విచారించడం లేదంటే, అవునని వాదిస్తావు. తరువాత విచారించ కూడదని బోధిస్తావు?

భగవాన్లు: నాకు తెలుసును నీకు కోపం వస్తుందని— కాని, ఇటువంటి కోపానికి జడిసి, నేను చెప్పవలసిన మాటలు మానేసి, శుష్క ప్రియాలు చెప్పడానికి, పెదవులకు బెల్లం రాసుకొనే రకం స్నేహితుణ్ణి కాను నేను.

భావనా: నీకు నా మీద అభిమానం లేదని, నిజమయిన స్నేహితుడివి కాదని నే నన్నానా?

భగవాన్లు: నేను చెప్పదలచింది ఒక టయితే మాటల ధోరణి ఇంకొక దారికి తీసుకు పోతూంది.

భావనా: అసలు మనం ఇప్పుడు ఏ మనుకొని ఏం లాభం? అసలు కొత్తగా చేయవలసింది ఏ ముంటుంది గనక?

భగవాన్లు: చెయ్యవలసింది లేకేం, ఉంది. నువ్వు మామూలుగా అందరు మనుష్యులలాగే వీలయినంత వరకూ సరదాగా ఉండడం— ఆవిడ వెళ్ళి పోయింది ఎలాగూ వెళ్ళి పోయింది ఈ కుర్రవాణ్ణి కూడా తీసుకొని పోయి ఉండ కూడదూ?

భావనా: అలాగే జరిగి ఉంటే నే నింత నిబ్బరంగా ఉండలేక పోయేవాణ్ణి. ఆవిడ నాతో కలిసి ఉన్నా నాది అన్న మమత బుద్ధి ఎన్నడూ కలగలేదు. నువ్వు చెప్పినట్లు పెళ్ళయి ఉంటే కలిగి ఉండునేమో? కాని, ఆవిడ గర్భవతి అయి ఉందని తెలిసిన క్షణం నుండి కూడా ఏదో చెప్పలేని మమకారం. నిజంగానే ఆవిడ భాస్కరాన్ని తీసుకొని వెళ్ళి పోయి ఉంటే, వెళ్ళి పోట్లాడి నా ఆస్తంతా ఇచ్చి అయినా వాణ్ణి తెచ్చుకొని ఉండే వాణ్ణి.

భగవాన్లు: అయితే మరి నీ కీ పెంపకపు బాధ్యత తప్పదంటావు?

భావనా: తప్పించుకో వాలంటే అరక్షణంలో తప్పి పోతుంది. కాని, వాడు లేందే నాకు ఒక క్షణం తోచదు. వాడి ఈ పసిలోజుల అస్వస్థతకూ నేను పడ్డ ఆవేదన ఇంతా అంతా కాదు.

భగవాన్లు: అదే నేననేది. దేని కయినా అది కూడదు.— కుర్రవాణ్ణి ఉంచుకో. సామాన్యంగా అందరి లాగే పెంచు. అంతేకాని, వాడే లోక మయి నట్టుగా కూర్చుంటేమ ఎలాగు? నీకు మరి వేరే జీవిత మనేదే లేదా? ఇంతగా మమతలో పడితే ప్రతి చిన్న విషయానికీ మనస్సుకు బాధగానే ఉంటుంది.

భావనా: నిజమే కాని, ఏం చెయ్యమన్నావు? వాణ్ణి విడిచి ఒక్క గడియ ఉండలేను.

భగవాన్లు: ఎందు కుండలేవు, మహా చక్కగా ఉండగలవు— వాడి సంరక్షణకు మీ భద్రయ్యా రామాచార్లూ చాలరంటే వేరే ఒక మనిషిని పెట్టి నువ్వు సాయంకాలం క్లబ్బుకూ, కబుర్లు చెప్ప, చదరంగం, పేకాట ఆడు, ఉదయం అధమం మీ తోటలో నలుగురికి కనబడేలా కూర్చో, వచ్చిన వాళ్ళకు నాలుగు కుర్చీలు వేయించి ఉంచు, అంతే చాలు, నెల్లాళ్ళలో నువ్వెంత మారిపోతావో, నీకే ఆశ్చర్యంగా ఉంటుంది.

భావనా: అంటే నేను నలుగురికీ కనబడడానికీ, నలుగురితో మాట్లాడడానికీ మొగమాట పడుతున్నాననా నీ ఉద్దేశం?

భగవాన్లు: సుమారు అలాగే అనుకో— దాని మాటకేం గాని, నువ్వు అనవసరంగా అతి ఆందోళన పడడం ఏమీ బాగా లేదు. వాడి సంరక్షణకు వేరే ఒక మనిషిని ఏర్పాటు చెయ్యి!

భావనా: నేనూ మా భద్రయ్యా ఉన్నాము చాలదూ?

భగవాన్లు: ఉహూ అంతకంటె కుర్రవాడి మానసిక వికాస దృష్ట్యా చూస్తే, ఆడ వాళ్ళ చేతుల్లో పెరగడం మంచిది... నేను చెప్తా లనుకొన్న అసలు విషయానికి వస్తున్నాను. మా ఆఫీసు ఎకౌంటెంటు ఉన్నాడు, అతనికి రెండో పెళ్ళి. వాళ్ళ మరదలు ఉందిలే. ఆ అమ్మాయికి పెళ్ళయిన ఆర్నెల్లకే వైధవ్యం ప్రాప్తించింది—నేనూ అమ్మాయిని చూచేను. మీ ప్రభావతి దేవితో సరిసమానంగా ఉంటుందని చెప్ప వచ్చును. ఇరవై ఏళ్ళుంటాయి; పేరు పద్మావతి. నీకు ఏ పద్ధతి ఇష్టమయినా సరే—

భావనా: అంటే ఏమిటి నీ ఉద్దేశం?

భగవాన్లు: వాళ్లు వాళ్ళు చాలా పేద వాళ్ళు. ఆ అమ్మాయికి మొదట పెళ్ళి కావడమే చాలా కష్టమయింది. ఇప్పుడా అమ్మాయి కుటుంబానికి ఒక పెద్ద భారంగా ఉంది. ఇది పరిస్థితి— నీకు కావాలంటే పెళ్ళి చేసుకో వచ్చును. లేదా మీ కుర్రవాడికి సంరక్షకురాలిగా ఉండమన్నా ఉంటుంది. ఇక ఆనంత తానే నిన్ను కలుసుకో వాలంటే, మళ్ళీ బయలు దేరు సంచారార్థం, రైల్లో. రాత్రి సెకెండు క్లాసులో నిన్ను కలుసుకొనే ఏర్పాటు చేయిస్తా ను.

భావనా: నే నంటే నీ కంత రాక్షసుడు లాగా కనిపిస్తున్నా నన్న మాట?

భగవాన్లు: ఇందులో రాక్షసత్వం ఏముంది? నేను చెప్పినట్లుగా గాని నువ్వు చేసినట్లయితే, అతి నిక్కష్టంగా తయారు కావలసిన ఒక యువతి బ్రతుకును చక్కని రాజ మార్గంలో నడిపిన ట్లవుతుంది. ఈ మారు మరో భానుమూర్తి అవతరించడులే—

భావనా: చివరికి నువ్వు నన్ను అర్థం చేసుకో లేదన్నమాట? అసలు నాకు నేనే కొంత అర్థం కాకుండా ఉన్నాను. ప్రభావతీ దేవితో ఆ రాత్రి జరిగినా విడిపోవడం ఇతరుల దృష్టిలో ఎంత సామాన్య మయినదిగా కనిపించినా నా దృష్టిలో అదేదో మహత్తర దైవ సంకల్పంలాగే ఉంటుంది. ఆవిడను నేను ఏ విషయంలోనూ బలవంతం చెయ్యనని మాట ఇచ్చాను. చివరవరకూ నిలబెట్టుకొన్నా న నే నా నమ్మకం. ఇక ఈ కుర్రవాడు కలగడం, పిడు పూర్తిగా నాదా దన్నట్టు ఆవిడ వెళ్ళిపోవడం ఇదంతా ఇలానే జరగవలసి ఉందనిపిస్తుంది. మరి ఈ జీవితంలో ఏ స్త్రీతో సంపర్కం పెట్టుకో దలచుకోలేను. ఇక, నువ్వు చెప్పిన ఆ అమ్మాయిని గురించి, వాళ్ళ వాళ్ళకు అభ్యంతరం లేకపోతే చదివించమను, సంగీతం చెప్పించమను, అయే ఖర్చు నేను భరిస్తా ను; అయితే, నా పేరు మాత్రం బయటికి రాకూడదు. చాలా రాత్రయినట్టుంది. పోదామా?

భగవాన్లు: అలాగే పద.

★

భావనా: ఇన్నేళ్ళయిన తరవాత ఇలా హఠాత్తుగా రావడం, మళ్ళీ ఇంతలో వెళ్ళి పోతాననడం నాకు అంతా ఏదో కథలోని వ్యవహారం లాగుంది. మిమ్మల్ని ఎదురుగా ఇంత స్పష్టంగా చూస్తున్నా ఇదంతా కలలాగే ఉంది.

ప్రభావతి: నా కిది ఎన్నాళ్ళుగానో కలగా ఉండి ఇవాళకు నిజమయింది. ఇన్నాళ్ళకు భాస్కరాన్నీ మిమ్మల్నీ చూడ గలిగేను. ఇక మరి నేను ఏమయినా ఎప్పుడు చచ్చిపోయినా మరి విచారం లేదు.

భావనా: చిన్నదానివి నీ కా మాట అనవలసిన అవసరం ఏం వచ్చింది.?

ప్రభావతి: నే నింకా మీ కంటికి చిన్నదానిలా కనిపిసు న్నానా?

భావనా: నా కంటికే కాదు, ఎవరి కంటికయినా నువ్వు చిన్నదానిలాగే కనిపిస్తా వు.

ప్రభావతి: ఏమోలెండి, అప్పుడే నేను కొందరు విమర్శకుల దృష్టిలో ముసలమ్మల వేషాలకు తప్ప పనికి రానట్టుగా ఉందిలెండి. మీ రిటీవల అట్టే సినిమాలు చూస్తున్నట్టు లేదు.

భావనా: అట్టే ఏమిటి అసలే చూడడం లేదు. బాబును భద్రయ్య తీసుకుని వెళ్తా ఉంటాడు. అయినా నువ్వున్నావని తెలిసి ఉంటే తప్పక చూస్తూ ఉండే వాణ్ణి.

ప్రభావతి: చూసినా పోల్చుకోడం కష్టమే. వేషమూ, భాషా అంతా కృత్రిమమే అంతా నటనే. పేరు కూడా మార్చుకున్నాను. అయితే మాత్రం

ఏదు నన్ను నేను మిమ్మల్ని గుర్తు పట్టలేక పోవడం ఏమిటి?

భావనా: పోనీ ఎన్ని మార్పులు వచ్చినా, మేము మాత్రం జ్ఞాపకం ఉన్నా మన్న మాట.

ప్రభావతి: జ్ఞాపకమా? మీ యిద్దర్నీ తలుచుకొని రోజంటూ లేనేలేదు. ఈ రెండు మూడేళ్ళనుండి కొస్త పేరూ డబ్బు వచ్చింది కాని, అది వరకు నేను కష్టపడ్డ యాతనలు భగవంతునికే తెలుసును. ఎన్నో మార్లు ఆత్మహత్య చేసుకోవా లనుకున్నాను. కాని. ఒక్కమారు కంటితో భాస్కరాన్ని చూడందే ప్రాణం విడిచి పెట్టా లనిపించ లేదు. అయితే వాణ్ణి నా వాడు అనుకోడానికి నాకు అధికారం లేదని నాకు తెలుసును.

భావనా: వాడు మీ వాడు కాక మరెవరి వాడు?

ప్రభావతి: పేదవాడుగా లోకంలో చలామణీ అవుతూ అందరివల్లా అవమానాలు పొందుతున్న మనిషికి ఎవరికీ తెలియకుండా రహస్యంగా ఒక నిక్షేపం ఉంటే ఎలా ఉంటుందో అలా ఉండేది నాకు మీ యిద్దర్నీ తలచు కొంటే. నన్ను గురించి లోకం ఎలా అనుకొంటేనేం, నాకు ఉండవలసిన సంపద ఏదో నాకు ఉంది అని ధైర్యం. అయితే మీరు మీకు సహజ మయిన ఔదార్యంతో భాస్కరం నా వాడంటున్నారు గాని వాడి మీద నాకు హక్కేముంది? వాడిని రెండేళ్ళయినా నిండకుండా విడిచిపెట్టి వెళ్ళి పోయాను. మీరు ఎంతో ఉదారంగా ప్రవర్తించి నప్పటికీ, ఎవరికో ఒకరికి కాస్త డబ్బిచ్చి పెంచడానికి ఇచ్చేస్తా రనుకొన్నాను గాని, ఇలా మీరే స్వయంగా వాడికి తల్లీ తండ్రీ అయి లోకాన్ని అలక్ష్యం చేసి మీ సౌఖ్యాన్ని మానుకొని వాణ్ణి పెంచగలరని నేను కలలో నయినా ఊహించలేకపోయాను.

భావనా: ఇందులో అంత ఊహించలేక పోవ డాని కేముంది? వాడు కూడా లేక పోతే నా కీ జీవితంలో మరేముంది గనక?

ప్రభావతి: మీ వంటి వారికి తాము చేస్తున్న పనులు అతి సామాన్యంగానే కనిపిస్తాయి. నా వంటి దానికి, మహోద్భుతాలుగా కన్పిస్తాయి. పుట్టు పూర్వోత్తరాల ప్రసక్తి ఎత్తకుండా నన్ను ఏ విషయంలోనూ బలవంతం పెట్టకుండా ఒక సింహాసనం మీద కూర్చో పెట్టేరు.

భావనా: ఇప్పుడంతకంటె వెయ్యిరెట్లు ఉన్నత మయిన సింహాసనం మీద ఉన్నావు ప్రజా హృదయాల్లో. నువ్వు వెళ్ళి పోవడమూ, నాకూ బాబుకూ వ్యక్తిగతంగా కష్టమూ నష్టమూ అయినా నీ వలన ఇంతటి రసానంద రూపమయిన ప్రజా సేవ జరగవలసి ఉంది మరి.

ప్రభావతి: కాని మీరు తెలుసుకోడంలో పొరపాటేమీ లేదు. భానుని వదిలించుకో దానికి మరి ఎన్నటికీ కనబడకుండా వెళ్ళి పోతానని మాట ఇవ్వడంతో నాని కోరికను ఒడంబడవలసి వచ్చింది. అక్కడనుండి, రేపనీ, ఎల్లుండనీ, ఈ కాలాంతంతో పని కాలయాపన జరిగింది. తరువాత మరి నా మీద నాకే అసహ్యం కలిగింది. మరి మీకు ఆ ఉత్తమ సంతానాన్ని అందించాలనే ఉద్దేశం లేక లేచి వెళ్ళిపోయాను. అప్పుడు పుట్టిన ఆడ పిల్ల పుట్టిన నాడే పోయింది.

భావనా: కారణం ఏదయితే నేమి, నువ్వు వెళ్ళి పోవడం మొదట్లో ఎంతో కష్టం అనిపించినా, దాని ఫలితం దానికి లేకపోలేదు. నాకు రోజంతా కాల క్షేపానికి పూర్తిగా నా వాడుగా భాస్కరం దొరి కాడు. ఈ పది సంవత్సరాలూ నే నొక చిన్న పిల్లవాడు లాగే చిన్న పిల్లల కుండే సుఖదుఃఖాలతోనే బ్రతికాను.

ప్రభావతి: మీరిదివరకు చేసిన దానికే మీ ఋణంతీర్చుకోలేను. ఇకముందుకూడా మీరు ఎన్నడూ నాగురించి బాబుకు తెలియనివ్వకండి. అంటే తల్లిని గురించి లోకులు చెప్పకుంటే చెప్పకో నియ్యండి. కాని, ఆమె ఈ చంద్రకళగా బ్రతికి ఉందని మాత్రం తెలియ నియ్యకండి.

భావనా: సరే, నీ యిష్టమే గాని, తెలిస్తే ఏమిటి కష్టమో నా కర్థం కాకుండా ఉంది.

ప్రభావతి: నేను నా మనసులోని ఉద్దేశం మీకు సరిగా తెలిసేలాగ చెప్పలేకపోతున్నాను. ఎందుకు మరిన్ని మాటలు? ఇది నా కోరిక— నేను నేటి వరకూ మీకు మరి లేనుకదా, రేపటినుండి కూడా లేనని అనుకోండి మీరు చెప్పినట్టు. ఇదంతా ఒక కల అను కొంటే సరి పోతుంది.

భావనా: కల అయినా కల్పన అయినా ఆనందం కలిగించేదయితే జ్ఞాపకం ఉంచుకొంటాము కదా! అటువంటిది యదార్థాన్ని లేదని మరిచిపోవడ మెలాగ?

ప్రభావతి: ఏదో నన్ను తృప్తిపరచటానికి అంటారు గాని, నాలో జ్ఞాపకం ఉంచుకోవలసిం దేముంది గనక? అయితే నా వల్ల మీకు కలిగిన యిబ్బంది మూలంగా నన్ను మరిచిపోలేక పోతున్నారేమో మరి నేను వెళ్తాను.

భావనా: అలాగే వెళ్ళవచ్చును గాని, ఎందుకింత తొందర? రెండు మూడురోజులుండి వెళ్ళ కూడదా? అబ్బాయిని సరిగాచూడనయినా చూడలేదు. వాడు ఇలా వచ్చి అలా వెళ్ళి పోయాడు. ఒక్క నాలుగు రోజులుండి వెళ్తే ఏమిటి నష్టం?

ప్రభావతి: నాలుగు రోజులుండి, మిమ్మల్నీ అబ్బాయినీ చూస్తూ ప్రశాంత మధురమయిన ఈ జీవితాన్ని మళ్ళీ రుచిచూస్తే నా పొడుగు ధనం పోసినా వదల గలనా?

భావనా: లేక పోతే ఏమిటి నష్టం? అయినా ఇంతసేపూ నా కా మాట సంభవమని స్ఫురించలేదు. ఏకంగా ఉండిపోతే మాత్రం ఏమి? నేను పెద్ద వైభవాన్ని గొప్పపేరు ప్రతిష్ఠలను కలిగించలేను గాని, సామాన్యమయిన జీవికి ఏమీ లోటుండదు.

ప్రభావతి: అసలు నా మటుకు కదలాలనే లేదు. అందుకుతోడు మీ రిలా ప్రలోభపెడితే మరీ కష్టం నే నుండి పోవడమన్నది మీకు ఏనాడో వచ్చి, కాల క్రమాన మాసిపోయిన మచ్చను మరీ వృద్ధి పరచడం— ముఖ్యంగా మనకంటె కూడా బాబుకు అదింత మాత్రం మంచిది కాదు. మొదటో నేను మీ కంట కూడా పడకూడ దనుకొన్నాను. వాణ్ణి స్కూలునుండి వస్తూ ఉండగానో వెళ్తూ ఉండగానో, చూసిపోవా లనుకొన్నాను. కాని, అలా మరీ దొంగలా వెళ్ళి పోవడం కంటె మీతో ఇలా మాట్లాడ్డం నా మనస్సుకు ఎంతో శాంతిగా ఉంది. నే నిక్కడ మరి ఉండను. అది ఏమీ మంచిది కాదు. నన్ను వెళ్ళి పోనియ్యండి ...

భావనా: నిన్ను నేను అప్పుడే కాదు, ఇప్పుడూ బలవంతం చెయ్యలేను.—

ప్రభావతి: మీ ఔదార్యం నాకు తెలియనిదికాదు. నా మీద ఎప్పుడు దయ పుడితే అప్పుడు అక్కడకు మీరు రావాలి. అక్కడ నా యింటికి ఎవరు ఎప్పుడు వచ్చినా విశేషంగా ఉండదు. కాని, మీరు ఒక్కరే రావాలి. నాకు మళ్ళీ ఎప్పుడయినా బాబును చూడాలని ఉంటే దూరం నించి చూసి వెళ్తాను. భద్రయ్యతో కూడా చెప్తారు కదూ, నా గురించి ఏమీ మాట్లాడ వద్దని.

భావనా: అలాగే, వాడు అనవసరంగా ఏమీ మాట్లాడడు. రైలుకు వెళ్ళాలన్నా ,ఇప్పటినుండి ఎందుకు? ఇంకా చాలా వే ళుంది కదా?

ప్రభావతి: ఉంటే ఉంది గాని, ఈ ఇంటినీ ఈ తోటనూ చూస్తూ ఉంటే నాకు ఉండి పోవాలనే ప్రలోభం ఎక్కువవుతుంది. అది మన కెవరికీ మంచిది కాదు. కాబట్టి మీకు నా మీద నిజంగా కోపం లేకపోతే, పదండి. స్టేషనుకు పోయి అక్కడ వెయిటింగు రూములో కూర్చుందాము. అడగడం మరిచి పోయాను, బాబుని ఆ రెండుఫోటోలు, మీది ఆ పెద్ద ఫొటో మీ రిద్దరూ కలిసి ఉన్న ఈ ఫొటో ఇవన్నీ నా కిచ్చెయ్యాలి. ఇవ్వరూ?

భావనా: నే నిచ్చేదేమిటి? నీ యిష్టం— అసలు నువ్వు బాబునే తీసుకొని పోతానన్నా నేను వద్దనలేదు.

ప్రభావతి: మరి నాలో అనవసరపు ఆశలు రేకెత్తించకండి. ఈ చీర చూడండి అప్పుడు మనది ఈ ఊరు రాగానే, నేను అంత ఖరీదెందుకండీ అంటూ ఉంటే నా మాట వినకుండా మీరు కొన్నది— బాగా లేదూ? నేను మొదటి మారు సినిమాల్లో నటించడానికి కంట్రాక్టు మీద సంతకం పెట్టి నది ఈ చీర కట్టుకునే. మరి నన్ను దిగ బెట్టరూ?

భావనా: దిగబెట్టడానికని బయలుదేరితే నన్ను తీసు కొని వెళ్ళిపోవు కదా? ఏ మంటే నువ్వు ఏది చెప్పినా నేను చెయ్యకుండా ఉండలేను. నీతో కలిసి వెళ్ళి పోవడం నా కయితే బాగానే ఉంటుంది కాని బాబును మాత్రం ఒంటి వాణ్ణి చెయ్య కూడదు. అయితే— మరి నీ ఫొటోఒకటి నా కివ్వవూ? చిత్రం కాకపోతే మనం కలిసి ఉన్న అంత కాలంలోనూ ఒక్క ఫొటో అయినా తీయించుకో లేదు.

ప్రభావతి: నాకయితే ఫొటోలు కావాలి గాని, మీ కెందుకు, మీకు బాబు ఉన్నాడు కదూ?

భావనా: అవును నిజమే, నిన్ను చూసూ మరిచి పోయేను.

ప్రభావతి: పదండి. బండి తీసుకొని రానక్కర లేదు. ఇక్కడ వీధి చివర దాకా నడిచి పోయి, అక్కడే ఏదో టాక్సీ తీసుకొందాము. నిజంగా మీకు నా మీద కోపం లేకపోతే అక్కడి కొక మారు రావాలి సుమండీ! ★